నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

వైన్స్‌లకు తాళం

- 14వ తేదీన తిరిగి ప్రారంభం



నవతెలంగాణ-ఎడపల్లి

ఈనెల 13న సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వైన్స్‌లకు తాళం పడింది. ప్రలోభాలను కట్టడి చేయడంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఈసారి పోలింగ్‌కు ముందు శనివారం సాయంత్రం 6 గంటలకు వైన్స్‌లు మూసివేయగా.. 14వ తేదీనా ఉదయం 10 గంటలకు తెరుచుకోనున్నాయి. జిల్లా కలెక్టర్ తో పాటు ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ బోధన్ పోలీస్ సిబ్బంది ఎడపల్లి మండల కేంద్రంలో ఉన్న వైన్స్‌కు తాళంవేసి సీల్ వేశారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం వైన్స్ కు తాళం వేసి సీజ్ చేశారు. ఎన్నికల ఓటు అనంతరం మంగళవారం ఉదయం యధావిధిగా వైన్సులతోపాటు కల్లు దుకాణాలు తెరుచుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

లారీలు రాక.. తడుస్తున్న ధాన్యం

- అధికారుల ఆదేశాలు పట్టని మిల్లర్లు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండల వ్యాప్తంగా గత 2,3 రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కళ్ళల్లోని అమ్మకానికి సిద్ధంగా ఉన్న రైతుల వరి ధాన్యం కుప్పలు తడిసి ముద్దవుతూ తీవ్ర నష్టం వాటిల్లుతుంది. తూకం అయిన ధాన్యం బస్తాలను తరలించేందుకు లారీలు రాకపోవడంతో కళ్ళల్లోనే వదిలేసి ఉంటున్నాయని శనివారం నాడు ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి,లింగారెడ్డిపేట్, పోసానిపల్లి, అడివి లింగాల, శబ్దల్పూర్ తదితర పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా అధికారులు స్పందించి లారీల కొరత ఏర్పడకుండా లారీలను పంపాలని,కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోలింగ్‌కు వేళాయే..

రేపే లోక్‌సభ ఎన్నికల పోలింగ్

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- ముగిసిన ప్రచార పర్వం..
- ప్రలోభాలపై పలు పార్టీల ఫోకస్

	నిజామాబాద్	జహీరాబాద్ (కామారెడ్డి జిల్లా)
ఓటర్లు	17,04,867	6,80,921
పోలింగ్ కేంద్రాలు	1808	913
బందోబస్తు సిబ్బంది	3000	1600 (మంది)

పోలింగ్ : సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

సార్వత్రిక ఎన్నికల సమరానికి సర్వం సిద్ధమైంది. ఇన్నిరోజులు వాడీవేడిగ సాగిన ప్రచారం శనివారంతో పరిసమాప్తం అయింది. ఈ నేపథ్యంలో ప్రచార అనంతరం కార్యక్రమాలపై పార్టీల అభ్యర్థులు ఫోకస్ పెట్టారు. రేపు(సోమవారం) పోలింగ్ చేపట్టనుండగా.. జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇది వరకే ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఇచ్చిన ఉన్నతాధికారులు.. పోలింగ్ ప్రక్రియకు సజావుగా సాగేలా ఏర్పాట్లు చేపడుతున్నారు. కాగా పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. అదనపు బలగాలతో బందోబస్తు చర్యలు చేపడుతున్నారు.

జోరుగా సాగిన లోక్‌సభ ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు స్థానాల్లో ప్రధాన పార్టీలు హోరాహోరీగా ప్రచారం చేపట్టాయి. నిజామాబాద్ లోక్‌సభ స్థానానికి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, బీజేపీ నుంచి ధర్మపురి అరవింద్‌తో పాటు మరో 26 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. జహీరాబాద్ స్థానంలో కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్, బీజేపీ నుంచి తాజా మాజీ ఎంపీ బీబీపాటిల్ బరిలో నిలిచారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ఇరు జిల్లాల్లో పోలింగ్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిజామాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలో 17 లక్షల మంది ఓటర్లు ఉండగా.. అం దుకు అనుగు నంగా 1808 పోలింగ్ కేం ద్రాలను ఏర్పాట్లు చేశారు. ప్రతి సెంటర్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పించినట్టు అధికారులు వెల్లడించారు. వేసవి నేపథ్యంలో తాగునీరు, టెంట్‌లు, ప్రథమ చికిత్స అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 13వ తేదీనా పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గం టల వరకు కొనసాగనుంది. ఈసారి అదనంగా గంట సమయం పోలింగ్ కోసం కేటాయించారు. నిర్ణీత సమయంలోగా పోలింగ్ కేంద్రం చేరుకునే వారికి గడువు మించిన తర్వాత సైతం ఓటు వేసే అవకాశం ఉంటుంది. కాగా పోలింగ్ సెంటర్‌ల వద్ద ఎలాం టి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ అధ్వర్యంలో చేపట్టారు. నిజామాబాద్‌లో సుమారు 3000 వేల పోలీస్ సిబ్బందితో పాటు అదనపు బలగాలను మోహరించనున్నారు. కామారెడ్డి 1600 మంది పోలీస్ సిబ్బందితో పాటు అదనపు బలగాలను రప్పిస్తున్నారు.

ప్రలోభాలపై నజర్ పెంచేనా..?

ప్రతి ఎన్నికల్లో ప్రచారం ముగియగానే ప్రలోభాలకు తెరలేవడం ఆనవాయితీగా సాగుతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. నేటి(ఆదివారం) పెద్దఎత్తున ప్రలోబాలకు తెరలేపే అవకాశం ఉన్నట్టు సమాచారం. గత అసెంబ్లీ ఎన్నికల్లో సైతం పోలింగ్ కంటే ముందు రోజు రాత్రి సమయంలో గల్లీల్లో ఇంటింటికీ తిరుగుతూ డబ్బులు పంచినట్టు ఆరోపణలు వ్యక్తమయ్యాయి. తమ గల్లీల్లో డబ్బులు పంచలేదని పలువురు కాలనీవాసులు బహిరంగంగానే వాపోవడం గమనార్హం. ఈసారి అలాంటి చర్యలకు ముకుతాడు వేసేనా..? అని చర్చలు వినిపిస్తున్నాయి.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఓటర్లందరూ ఓటు వేయాలి : కామారెడ్డి కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

13న జరిగే లోక సభ పోలింగ్ కు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయుటకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని, ఓటర్లు వంద శాతం పోలింగ్‌లో పాల్గొనవలసినదిగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 6,80,921 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో 3,28,879 మంది పురుషులు, 3,52,012 మంది మహిళలు కాగా 30 మంది ట్రాన్స్‌జెండర్లని అన్నారు. ఇందులో 20,962 మంది యువ ఓటర్లు, 3,865 మంది సీనియర్ సిటిజన్లు, 16,503 మంది దివ్యంగులున్నారని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు వీలుగా 913 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. 64 సమస్యాత్మక లోకేషన్లలో 183 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి గట్టి భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఇందుకోసం 64 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని తెలిపారు. ఆదివారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి 1977 బ్యాలెట్ యూనిట్లు, 987 కంట్రోల్ యూనిట్లు, 1,107 వివి పాట్ లను, ఎన్నికల సామాగ్రిని, సిబ్బందిని 94 రూట్ల ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలను తరలిస్తున్నామన్నారు.



వైద్యశాఖలో కీచకుడు

- మహిళా వైద్యులతో దుష్ప్రవర్తన
- అకారణంగా తాకుతూ, వ్యక్తిగత, కుటుంబ విషయాలు ఆరా తీస్తున్నట్టు వాపోయిన వైద్యులు
- డీఎంఅండ్‌హెచ్‌వోపై కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు
- ఉన్నతాధికారుల అండ ఉండటంతో రెచ్చిపోతున్నట్టు వాపోయిన సిబ్బంది

నవతెలంగాణ-రామారెడ్డి

వైద్యశాఖలో వైద్యులందరినీ సమన్వయం చేస్తూ.. పేదలకు వైద్య సాయం అందేలా చూడాల్సిన జిల్లా వైద్యాధికారి కీచకుడి అవతారం ఎత్తారు. మహిళా వైద్యులు, సిబ్బంది కనిపిస్తే చాలు.. వారిని తాకుతూ మాట్లాడటం, సమావేశాల్లో పక్కన కూర్చోమంటూ వారి వ్యక్తిగత వివరాలు ఆరా తీస్తూ లైంగికవేధింపులకు పాల్పడుతున్నట్టు వాపోతున్నారు. ఎవరైనా ఎదురిస్తే.. వారిపై కక్ష పెంచుకొని వేధింపులు చేస్తుండటం గమనార్హం. వీటిని తట్టుకోలేక ఇటీవల మహిళా వైద్యులు కలెక్టర్‌కు, సీపీకి ఫిర్యాదు చేయడంతో విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా వినతిపత్రంలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల అండతో రెచ్చిపోతున్న కామారెడ్డి డీఎంఅండ్‌హెచ్‌వోపై చర్యలు తీసుకోవాని జిల్లాలోని మహిళా వైద్యులు, సిబ్బంది ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్తే..

కామారెడ్డికి డీఎంఅండ్‌హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి వేధింపులు ప్రారంభమైనట్టు మహిళా వైద్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీనా నిర్వహించిన శిక్షణలో.. డీఎంఅండ్‌హెచ్‌వో ఆకస్మాత్తుగా వచ్చి ఓ మహిళా వైద్యురాలి పీహెచ్‌సీలో నెలకొన్న సమస్యలపై మాట్లాడుతూ.. మహిళా వైద్యులందరూ వ్యభిచారులుగా పనిచేస్తున్నారంటూ జుగుప్సాకరంగా మాట్లాడినట్టు సమాచారం. పీహెచ్‌సీలను సందర్శించే సమయంలో మహిళా వైద్యులను తాకుతూ, వారిని తన పక్కన కూర్చోమంటు వేధింపులకు గురి చేస్తున్నట్టు పలువురు వాపోయారు. ఎవరైనా ఎదురిస్తే వారిపై కేకలు వేస్తూ కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని ఆవేదన చెందుతున్నారు.

మీ భర్తతోనే ఉంటున్నారా?

'మీకు పెండ్లయిందా..? మీ భర్తతోనే కలిసి ఉంటున్నారా..? వేరేగా ఉంటున్నారా.? మిమ్మల్ని మీరు ఎలా మెయింటేన్ చేసుకుంటున్నారు..' అంటు వెకిలి ప్రశ్నలు వేస్తూ వేధిస్తున్నట్టు వాపోతున్నారు. ఇటీవల ఓ మహిళా వైద్యురాలు గర్భవతి కాగా.. దగ్గరలో ఉన్న పీహెచ్‌సీకి ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరగా.. 'అసలు నువ్వు గర్భిణీ ఎందుకు' అయ్యావ్ అంటూ వేధింపులకు గురి చేసినట్టు సమాచారం. ఓ వైద్యురాలి తల్లి వితంతువుగా కాగా వ్యక్తిగత కుటుంబ విషయాలు పదేపదే అడుగుతూ ఇబ్బందులకు గురి చేసినట్టు సమాచారం. ఓ మహిళా డిప్యూటీ డీఎంహెచ్‌వోతో అయితే.. పురుష సిబ్బంది ముందే.. 'ఇంత అందం ఎలా మెయిటెన్ చేస్తున్నావ్ అంటూ' అడగుతూ మానసిక క్షోభకు గురి చేస్తున్నట్టు వాపోయారు.

కార్యాలయంలో అర్ధనగ్న ప్రదర్శన

సదరు డీఎంఅండ్‌హెచ్‌వో తన కార్యాలయంలో అర్ధ నగ్నంగా నిద్రిస్తాడని సమాచారం. విధులకు సంబంధించిన ఏమైనా విషయాలు మాట్లాడేందుకు మహిళా వైద్యులు వెళ్తే.. అలానే అర్ధనగ్నంగా ఉండి మాట్లాడుతారట. కంపౌండర్‌ను డోర్ వేయమని సూచిస్తాడట. దీంతో కార్యాలయంలోకి వెళ్లేందుకే భయాందోళనకు గురవుతున్నామని ఫిర్యాదులో మహిళా వైద్యులు ప్రస్తావించారు.

ఉన్నతాధికారుల అండదండ..?

ఉన్నతస్థాయిలో ఉన్న అధికారి తన అధికారాన్ని ఉపయోగించు కుంటూ మహిళా అధికారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. అతడి ప్రవర్తన అసభ్యంగా ఉండటంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియక కుమిలిపోతున్నారు. తమ ఉద్యోగం, జీవతం గురించి మదనపడుతూ మానసిక కుంగుబాటుకు లోనవుతున్నారు. మహిళా వైద్యుల పట్ల లైంగిక, మానసిక వేధింపులకు పాల్పడుతున్న డీఎంహెచ్‌వోపై చర్యలు తీసుకోవాలని జిల్లాలోని మహిళా వైద్యులు డిమాండ్ చేస్తున్నారు. తమతో ప్రవర్తించిన తీరు, తమను తాకిన తీరు పట్ల, వ్యక్తిగత, కుటుంబ విషయాలు, తరుచూ ఫోన్ చేస్తుండటంపై కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

ఇంతటి వేధింపులకు పాల్పడిన సదరు డీఎంఅండ్‌హెచ్‌వోపై చర్యలు తీసుకుంటారో లేక ఉన్నతాధికారుల అండ ఉండటంతో చర్యలకు వెనకడుగు వేస్తారో వేచి చూడాల్సిందే.

ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఓటర్లందరూ పోలింగ్‌లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు కోరారు. ఓటరు కార్డు లేకపోయినా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకించి ఇదివరకటి ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించినట్టు తెలిపారు. కాగా, నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో మొత్తం 17,04,867 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు.

పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి 9 కేసులు నమోదు చేశామని అన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా నిజామాబాద్ జిల్లా పరిధిలో 3000 పైచిలుకు మందితో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలను మోహరిస్తామన్నారు.



పోలీస్ కవాతు

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 13న రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నిక కోసం జుక్కల్ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల పోలీస్ బందోవస్తులో భాగంగా మద్నూర్ మండల కేంద్రంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం మండల కేంద్రంలో పోలీస్ కవాత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల బందోబస్తులో భాగంగా జుక్కల్ నియోజకవర్గం కోసం వచ్చిన పోలీస్ బలగాలతో ఎస్సై పోలీస్ కవాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పోలీసులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఇక పంపకాలే..

- గ్రామాలకు చేరిన మద్యం



నవతెలంగాణ-బోధన్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గత 15 రోజులుగా ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు జోరుగా ప్రచారాలు నిర్వహించారు. ఆయా పార్టీల ఎంపీ అభ్యర్థులు మండలాల వారీగా తిరుగుతూ రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లతో జనాలను ఆకట్టుకునేలా ప్రయత్నించారు. కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి వారి పార్టీ మేనిఫెస్టోను ప్రజల వివరించారు. ఈ ఎంపీ ఎన్నికలలో తమను గెలిపిస్తే నియోజకవర్గాలను సంపూర్ణంగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికలు కావడం వలన అభ్యర్థులు ప్రతి మండలానికి గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి ఉండడంతో ఎన్నికల ప్రచార బాధ్యతను ఎమ్మెల్యేలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు చేపట్టారు.

కాగా ప్రస్తుతం ప్రచారం ముగియగా ప్రలోభాలకు పెద్దఎత్తున తెరలేపినట్టు సమాచారం. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మద్యం దుకాణాలకు బంద్ ప్రకటించగా.. అంతకంటే ముందే మద్యం బాటిల్లు గ్రామాలకు చేరాయి. ఇంటింటికీ పంపిణీ చేసేందుకు క్వార్టర్ బాటిల్లు సిద్ధం చేసుకున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రచార సమయంలో సైతం పొద్దంతా ప్రచారం చేస్తూ రాత్రి వేళ మద్యం పంపిణీ చేసినట్టు భోగట్ట.

సీబీఐ, ఈడీ, అదానీలే మోడీ పరివార్

- ఆ పరివార్‌ను ఓడిద్దామని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- ప్రియాంకగాంధీతో కలిసి కామారెడ్డిలో రోడ్ షో, కార్నర్ మీటింగ్

నవతెలంగాణ-కామారెడ్డి

నరేంద్ర మోడీ కా పరివార్ ఈడి, సిబిఐ, ఢిల్లీ పోలీస్, ఆదా ని, అంబానీ అని రాహుల్ గాంధీ పరివార్ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ సురేష్ షెట్కార్, షబ్బీర్ అలీ, దామోదర్ రాజా నరసింహ, లక్షల కోట్ల కాంగ్రెస్ కార్యకర్తలు రాహుల్ పరివార్ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అందరం కలిసి మోడీ పరివార్‌ను ఓడించాలన్నారు. ఇందు కు మీరందరూ సిద్ధమేనా అని ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం ఏఐసీసీ నాయకులు ప్రియాంకగాంధీతో కలిసి రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సీఎం మాట్లాడుతూ... ఈరోజు ఆలస్యమైనా జహీరాబాద్ గడ్డమీ ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను గెలిపించాలనే ఉద్దేశంతో ప్రియాంక గాంధీ మహారాష్ట్ర నుండి హైదరాబాద్, హైదరాబాద్ నుండి తాండూర్, తాండూరు నుంచి కామారెడ్డికి పరుగు పరుగున వచ్చారన్నారు.





రోడ్‌షోలో మాట్లాడుతున్న ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డి

ఈ దేశంలో రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, రిజర్వేషన్లు తొలగించాలని 400 సీట్లు గెలవాలని మోడీ ప్రయత్నం చేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడైన రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 150 రోజులు 4000 కిలోమీటర్లు ఎండ వాన చలి అని చూడకుండా పాదయాత్ర చేసి పేదల కష్టా లను తెలుసుకున్నాడన్నారు. బిజెపి రద్దు చేయాలనుకుం టున్నా రాజ్యాంగాన్ని కాపాడి రిజర్వేషన్లను తీసేయాలనుకుంటున్న రిజర్వేషన్ పెంచాలని ఆయన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలకు అండగా ఉండేందుకు కృషి చేస్తున్నాడన్నారు. సురేష్ షెట్కార్‌కు లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అంతకుముందు ప్రియాంకగాంధీ ప్రసంగించారు. కాంగ్రెస్ పుట్టినప్పటి నుండి పేదల కోసమే పని చేస్తుందని పేదల కోసం ఆలోచించే పార్టీ దేశంలో ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని అన్నారు. రైతులకు సంబంధించిన ఎంఎస్పి చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు అమలు చేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ 10 సంవత్సరాల కాలంలో ఎస్సీ, ఎస్టీలకు, బీసీ మనారిటీలకు, పేదలకు, రైతులకు, చిన్నచిన్న దుకాణ దారులకు, వ్యాపారుల కోసం చేసిందేమీ లేదన్నారు. మోడీ ఈ పదేండ్లలో తన అనుచరుల అభివృద్ధిపైనే దృష్టి పెట్టాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి కూ లీలకు రోజుకు 400 రూపాయలు వచ్చే విధంగా చూస్తా మన్నారు. మా తల్లి సోనియాగాంధీని మీరు సోనియమ్మ అని పిలుస్తారని, నేను మీ సోదరి లాంటిదేనని అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే పేదలకు మేలు జరుగుతుందని, ప్రతి మహిళా అకౌంట్లో లక్ష రూపాయలు వేస్తామన్నారు. కాంగ్రెస్ గెలుపు తెలంగాణ నుండే మొదలు అయిందన్నారు. ఈ కార్నర్ మీటింగ్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌షెట్కార్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు

చేతిగుర్తుకు ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి, ఆలేరు నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న బాస వేణుగోపాల్ యాదవ్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. శనివారం ఆయన భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బొమ్మల రామారం మండలం నాగినేనిపల్లెలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలను కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ నెల 13న జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెయ్యిగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుపై కూలీలకు వివరించారు. కాగా ఈసారి కూడా చేయిగుర్తుకు ఓటేస్తామని ఉపాధి కూలీలు మాట ఇవ్వడం సంతోషకరమని బాస వేణుగోపాల్ యాదవ్ పేర్కొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

- ట్రైయినీ ఐపీఎస్ చైతన్యరెడ్డి
- రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసు కవాతు

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్

ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ట్రెయినీ ఐపీఎస్ చైతన్యరెడ్డి అన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం సాయంత్రం 5.30 గంటల సమయంలో నిజామాబాద్ రూరల్ పోలీస్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీలో వందమంది పోలీసులతో నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, ట్రెయినీ ఐపీఎస్ చైతన్యరెడ్డి కవాతు (ఫ్లాగ్ మార్చ్) నిర్వహించారు. అదేవిధంగా వివిధ పోలింగ్‌స్టేషన్‌లలో విధులు నిర్వహించడానికి వచ్చిన పోలీస్ సిబ్బందికి, వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లలో విధులను ఏ విధంగా నిర్వహించాలనే విషయమై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఓడించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు అన్నారు. శనివారం నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని నిజాంకాలని, సనకాలని, లతీఫ్‌కాలనిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో నిత్యావసర ధరలు పెంచడంతో సామాన్యుడు బతికే పరిస్థితి లేదని, లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ పెట్టుబడిదారులకు రుణమాఫీ చేశాడని, మందిర్, మసీదు పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగంగానే ప్రభుత్వ సెక్టార్ సంస్థలు మొత్తం ప్రైవేట్ పరం చేస్తున్నారని, ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ అయితే రిజర్వేషన్లు వర్తించవని భవిష్యత్తులో సామాన్యులకు ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదని, కావున పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో న్యూడెమొక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, న్యూడెమొక్రసీ నాయకులు శివకుమార్, జెల్ల మురళి, తంకడి భాస్కర్, వాసీం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-పోతంగల్

బాన్సువాడ నియోజకవర్గంలోని పోతంగల్ మండలంలోని హంగర్గ ఫారంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి పరిధిలోని జాతీయ రహదారి వద్ద ఉన్న టిఎస్ మోడల్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్ కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభమైందని, ఆసక్తిగల పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ దరఖాస్తులను సబ్మిట్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 25 వరకు ఉందని పేర్కొన్నారు. అప్లికేషన్ చేసుకోవడానికి ఎలాంటి ఫీజు లేదని ఆయన తెలిపారు. మోడల్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, ఎంఈసి ఉన్నాయిని పేర్కొన్నారు. ఎంపిక విధానం పదో తరగతిలో జీపిఏ లోకల్ రిజర్వేషన్ గ్రూప్ వారిగా పర్ఫామెన్స్ ఆధారంగా ఉంటుందని వివరించారు. దూర ప్రాంత బాలబాలికలకు కళాశాల ఆవరణలోని బాలికల వసతి గృహం సౌకర్యం ఉందని, కేవలం 100 సీట్లు మాత్రమే ఉన్నాయని వివరించారు. ఇదే కాకుండా రాకపోకలు సాగించే విద్యార్థులకు బస్‌పాస్ సౌకర్యం పోస్ట్ మ్యాట్రిక్ స్కాలర్షిప్ సౌకర్యం ఉందని తెలిపారు. ఎంపిక లిస్ట్ సేకరించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని ఆయన వివరించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తున్నప్పుడు ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఎస్ఎస్సి మార్కులు ఎంటర్ చేయవలసి ఉంటుందని మీసేవ సెంటర్లలో సంప్రదించాలని గణేష్‌కుమార్ తెలిపారు.

144 సెక్షన్ అమలు

- ఎస్ఐ మనోజ్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలున్నందున ఎలక్షన్ కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాలు జారీ చేశారని, దాని ప్రకారం నియమాలు అమలులో ఉంటాయని ఎస్సై బి మనోజ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 తేదీ సాయంత్రం 6గంటల నుంచి 14 తేదీ ఉదయం 6 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. సెక్షన్ 144 అమలులో ఉన్నందున 5గురు అంతకంటే ఎక్కువగా వ్యక్తులు గుమిగూడి ఉండవద్దని సూచించారు. ఎన్నికల రోజు 13న ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ పార్టీకి చెందిన వారైనా పోలింగ్ కేంద్రాల కంటే 200 మీటర్ల లైన్ బయట కానీ, ఇంకా ఎక్కడ కూడా టెంట్లు వేయవద్దని పేర్కొన్నారు. ఒకే ఒక టేబుల్, 2 కుర్చీలు మాత్రమే వేసుకోవచ్చని, ఎండను తట్టుకోవడానికి గొడుగులు వేసుకోవచ్చని సూచించారు. పార్టీ గుర్తులు, పార్టీ కండువాలు, పార్టీ టోపీలు ధరించి ఉండవద్దని పేర్కొన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు ఇందల్‌వాయి మండలంలో ఉండడం నిషేధం ఉంటుందని, ఫంక్షన్ హాల్స్‌లో, కమ్యూనిటీ హాళ్లలో, గెస్ట్‌హౌస్‌లలో ఇతర నియోజకవర్గ ప్రజలను ఉంచవద్దని తెలిపారు. వైన్‌షాప్స్, కల్లు దుకాణాలు మూసి వేయాలని, పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) నుంచి 200 మీటర్స్ దూరంలోపల గల ఇండ్లలో ఆ ఇంటి వారు తప్ప ఇతరులు ఉండరాదని తెలిపారు. పోలింగ్ రోజున 13న పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) లోనికి మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్‌లకి అనుమతి లేదని ఆయన తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేసే వారు మొబైల్ ఫోన్‌ని తీసుకొని రాకూడదని, టెంట్ హౌస్ ఓనర్లు ఎవరు కూడా ఏ రాజకీయ పార్టీల వారికీ కూడా పోల్‌డే రోజున పోలింగ్ బూతుల బయట వేయడానికి టెంట్లు ఇవ్వవద్దని సూచించారు. పై నిబంధనలు ఎవరైనా అతిక్రమించినచో చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై బి.మనోజ్‌కుమార్ సూచించారు. ప్రజలు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

పోచమ్మ గుడి వద్ద మంచినీటి సౌకర్యం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగల్‌పాడ్ రెవెన్యూ శివారులో పోచమ్మ గుడి వద్ద ఎడపల్లి గ్రామానికి చెందిన బచ్చువేణుగోపాల్ గుప్తా దంపతులు పోచమ్మ గుడి వద్ద భక్తులు సౌకర్యం మేరకు సింగిల్‌ఫేజ్ మోటార్‌కు సంబంధించిన సామగ్రిని సుమారు రూ.11,500 కొనుగోలు చేసి మంగళ్‌పాడ్ గ్రామ పెద్దలకు అందజేశారు. పోచమ్మ గుడికి వచ్చే భక్తులకు మంచి నీటి సౌకర్యం కల్పించడం పట్ల బచ్చు వేణుగోపాల్‌గుప్తా దంపతులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడవద్దు.. అండగా ఉంటా

- మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ముదిరాజ్
- అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని డోంకల్ గ్రామానికి చెందిన నిరుపేద అయిన చిన్నయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ బాధిత కుటుంబానికి తనవంతుగా రూ.8000 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబానికి ఎళ్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కిసాన్‌కేత్ మండలాధ్యక్షులు ఎల్‌బిసి గంగాధర్, రోహిత్‌గౌడ్, బొల్లారం చిన్నగంగారాం, వడ్ల బస్టర్, బొడిగే గంగారాం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-వర్ని(చందూర్)

పార్లమెంట్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీల వద్ద శనివారం ప్రచారం నిర్వహించారు. మాజీ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బాలకిషన్ గౌడ్ ఉపాధి హామీ పనులు చేసే ఓ అవ్వకు తట్ట ఎత్తి అవ్వ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీగా మన సురేష్ కుమార్‌ను గెలిపించాలని కోరారు.

2025 డిసెంబర్‌లో చక్కెర ఫ్యాక్టరీలో క్రషింగ్ ప్రారంభిస్తాం

- ప్రజల సమస్యల పట్ల అర్వింద్‌కు అవగాహన లేదు
- కాంగ్రెస్‌ను గెలిపించండి
- ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సెప్టెంబర్17 నాటికి ఫ్యాక్టరీపై క్యాబినెట్ తీర్మానం చేస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా చెప్పారని, 2025 డిసెంబర్‌లో బోధన్, మెట్‌పల్లి చక్కెర కర్మాగారాలలో క్రషింగ్ ప్రారంభిస్తామని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ది ప్రెస్‌లో భాగంగా ఆయన మాట్లా డుతూ..



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి

'పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకగా కొట్లాడా. 5 సంవత్సరాలు అధికార పార్టీ ఎంపీగా ఉండి అభివృద్ధిని పట్టించుకోని అర్వింద్ ఇప్పుడు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బూటకపు హామీ లిస్తున్నాడు. ప్రజల సమస్యల పట్ల అర్వింద్‌కు అవగాహన, చిత్తశుద్ధి లేదు. అర్వింద్ కవితను ఆదర్శంగా తీసుకుని పనిచేశారు. ఆయన కార్య కర్తలకు, నాయకులకు, ప్రజలకు ఎవరికీ అందుబాటులో లేరు. ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారు. నా గెలుపుకోసం కాంగ్రెస్ నేతలందరూ కృషి చేస్తున్నారు.' అని తెలిపారు. నిజామాబాద్ స్మార్ట్ సిటీ జాబితాలో లేకపోవడానికి సిట్టింగ్ ఎంపి అర్వింద్ నిర్లక్ష్యమే కారణమని అన్నారు.

తాను గెలిస్తే స్మార్ట్ సిటీ జాబితాలో చేర్పించి అభివృద్ధి చేయిస్తానని వివరించారు. మహిళా డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయిస్తానన్నారు. బోధన్ టు బీదర్, ఆర్మూర్ నుండి ఆదిలాబాద్‌కు రైల్వే లైన్ కోసం కృషి చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు వంద శాతం అమలవుతున్నాయియని, పింఛన్ పెంపు త్వరలోనే ఉంటుందని అన్నారు.

పోలింగ్ బూత్‌ల వద్ద దారి మళ్లింపు

- పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 13న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లకు వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా సంబంధిత పోలింగ్ బూత్‌ల వద్ద ట్రాఫిక్ మళ్లిస్తున్నామని కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పట్టణంలో 1వ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల మాలపల్లి మెయిన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్లో పోలింగ్ బూత్ ఉన్నందున పోలింగ్ బూత్‌కు ముందుగానే ఉన్న ఎడమ, కుడి బైలైన్లలోనూ దారి మళ్లింపు, టౌన్ 2 పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గోల్డెన్ జూబ్లీ స్కూల్లో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరని తెలిపారు. టౌన్ 3 పోలీస్‌స్టేషన్ పరిధిలో సి.ఎస్.ఐ కాలేజి, ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్, జి.జి కాలేజి పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించగలరని సూచించారు. టౌన్ 4 పోలీస్ స్టేషన్ పరిధిలోని విశ్వశాంతి కాలేజి, ప్రభుత్వ పాఠశాల పూలాంగ్ చౌరస్తా పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించాలని, టౌన్ 5 పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పీలా స్కూల్ ముజాహిద్‌నగర్, క్రిసెంటు పబ్లిక్ స్కూల్ ఖిల్లా రోడ్డు పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించాలని తెలిపారు. టౌన్ 6 పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటోనగర్‌లోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్, అర్సపల్లిలోని ఇందూర్ ఐ.టి.ఐ, అర్సపల్లిలోని ప్రభుత్వ హైస్కూల్ పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించాలని సూచించారు. ఆర్మూర్ పట్టణంలో ఫతేపూర్ ఎక్స్‌రోడ్డు పిప్రి గ్రామం, ఖాశీ హనుమాన్ ఎక్స్‌రోడ్డు, అశోక్‌నగర్ ఎక్స్‌రోడ్డు నుంచి ధోబీగాడ్ వరకు, జిరాయత్‌నగర్ ఎక్స్‌రోడ్డు ఆర్మూర్ పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించాలని తెలిపారు. బోధన్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి, రెంజల్ బేస్‌లోని నిజామీయా స్కూల్, రాకాసిపేట్, మధుమలాంచ స్కూల్ పరిసర ప్రాంతాలలో పోలింగ్ బూత్ ఉన్నందున వాహనాదారులు వేరే ఇతర మార్గాల ద్వారా ప్రయాణించి ఓటర్లకు ఇబ్బంది కలగకుండా సాఫీగా ఓటర్లు వినియోగించుకునే విధంగా ఉండాలని తెలిపారు.

రోగుల సేవలో నర్సులు

నేడు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

నవతెలంగాణ-ఆర్మూర్



ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం నిర్వహించే వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా నేడు నర్సుల దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవంగా గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్నారు.

కోవిడ్ మహమ్మారిలో సైతం..

ప్రపంచంలోని మొత్తం ఆరోగ్య కార్యకర్తలలో సగానికి పైగా నర్సులు ఉన్నారు. కోవిడ్ 19 మహమ్మారి సమయంలో నర్సులు పోషించిన పాత్ర ఎంతో కీలకమైంది. వారు అందించిన సేవలు ప్రపంచ ప్రజలందరికీ తెలుసు. వృత్తి పరమైన బాధ్యతలతో పాటు ఆరోగ్యం, వ్యక్తిగత రక్షణ, పరికరాలకు అంతరాయం లేకుండా రోగులకు సేవలను అందించారు.

ఉమ్మడి జిల్లాలలోనూ..

ఉమ్మడి జిల్లాలలోనూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో నర్సులు అందిస్తున్న సేవలు అనిర్వచనీయం. డాక్టర్లు సర్జరీని చేస్తే వారికి వెన్నంటి ఉంటూ రోగుల యోగ క్షేమాలను వారి ఆయురారోగ్యాలను ప్రతినిత్యం తెలుసుకుంటూ సేవలు అందిస్తున్న నర్సులు ఎందరో ఉన్నారు.

సేవ చేయడం గర్వంగా ఉంది

నేను ఈ వృత్తిని ఎంచుకుని ప్రజలకు సేవ చేయడం గర్వంగా ఉంది. నర్సుగా పనిచేయడం సంతృప్తిగా ఉంది. ప్రస్తుతం ప్రతీది కల్తీమయమైంది. అందుకే ప్రజలు కల్తీ ఆహారానికి దూరంగా ఉండి ఆరోగ్యాలను కాపాడుకోవాలి

- త్రివేణి, స్టాఫ్ నర్స్ నందిపేట్ పీహెచ్‌సీ.



రోగుల యోగక్షేమాలకై

మా హాస్పిటల్‌కు వచ్చే ప్రతి ఒక్క రోగుల సేవలకై ముందుండి కీలక పాత్ర పోషించేది నర్సులే. వచ్చిన నాటి నుంచి డిశ్చార్జ్ అయ్యేవరకు వారిని కంటికి రెప్పలా చూసుకుంటూ ఆరోగ్యవంతుల్ని చేస్తూ పంపిస్తున్నాం.

- శేఖర్‌రెడ్డి, ఆశ హాస్పిటల్, ఆర్మూర్.



మా సేవలను గుర్తించడం అభినందనీయం...

వైద్య నారాయణ హరి అంటూ వైద్యులను దేవునితో సమానంగా పోలుస్తుంటాం. వైద్యులకు వెన్నంటే ఉంటూ మా నర్సులు సేవలను అందిస్తున్నారు.


- శ్వేత, స్టాఫ్‌నర్స్, లైఫ్ హాస్పిటల్ ఆర్మూర్.



అన్ని రకాల సేవలు అందించటంలో నర్సులదే కీలక పాత్ర

ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సేవలు అందించటం నర్సులదే బాధ్యత. తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్జన్మను ఇచ్చేది వైద్యులు అయితే, అందులో కీలక పాత్ర పోషించేది నర్సులే.

- ప్రేమలత, పబ్లిక్ హెల్త్ నర్స్, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్మూర్.



జీవన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

- కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యునిగా జీవన్‌రెడ్డి గెలుపునకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఉప్లూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యాలయంలో గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముదిరాజ్ సంఘం సభ్యులు బైండ్ల శ్రీను, రాజేందర్, భాజన్న, భాస్కర్, నడ్పి భూమన్న, భాను, బుచ్చన్న, చిన్న భాజన్న, రాజేశ్వర్ తదితరులు కాంగ్రెస్ గూటికి చేరారు. అదేవిధంగా ఉప్లూర్ యూత్ సభ్యులు సాగర్, ఉబెదు, రాజు, ఉప్లూర్ పద్మశాలి సీనియర్ నాయకులు నందగిరి వెంకట్ కాంగ్రెస్‌లో చేరారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు

వీరందరినీ సునీల్ కుమార్ కండువాలు వేసి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న 6 గ్యారెంటీలతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ తీసుకుపోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సుంకెట రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తక్కురి దేవేందర్, గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ముల రవీందర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- గత ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

హామీల అమలు చేయటంలో రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్, బిజెపికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. బిజెపి ఎంపీ అరవింద్ ఏనాడూ ప్రజల మధ్య లేరు.. మన బాగోగులు పట్టించుకోలేదన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక బాజిరెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం వేల్పూర్ మండలం అమీనాపూర్, లక్కోరా గ్రామాల్లో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలను కలిసి బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. బాజిరెడ్డి గోవర్ధన్ ఫైటర్, ప్రజల మనిషి, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడన్నారు. మాకు బలం ఇవ్వండి, ప్రభుత్వం హామీలు అమలు చేసేదాక మీకోసం పోరాటం చేస్తామని తెలిపారు.

మార్పు కావాలి, మార్పు రావాలి అంటూ అనేక అలవి కానీ హామీలిచ్చి, ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. మార్పు అనేది హామీల అమలులో కాకుండా కరెంట్ కోతల్లో, మోటార్లు కాలడంలో, పంటలు ఎండటంలో, పంటలు కొనుగోలులో, సాగు, తాగునీరు ఇబ్బందులు ఏర్పడటంలో మార్పు వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కి కూర్చున్న రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వెంటనే డిసెంబర్ 9న 6 గ్యారంటీలు, 13న హామీలపై తొలి సంతకం చేసి 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని తెలిపాడన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు కాదు 150 రోజులు గడిచినా హామీలు అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల

అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుని స్వీకరించి, ప్రజల పక్షాన ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేదాక పోరాడుతామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ జిల్లాలో నేను ఒక్కణ్ణే గెలిచాను నాకు తోడుగా బాజిరెడ్డిని ఎంపీగా గెలిపించి ఇవ్వండి, ఇద్దరం కలిసి ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నించి హామీలు అమలయ్యేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో వేల్పూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి.. దేశాన్ని రక్షించండి

- మాస్‌లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీని ఓడించి.. దేశాన్ని రక్షించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అన్నారు. ప్రజావ్యతిరేక బిజెపిని ఓడించాలని పిలుపునిస్తూ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్ఆర్ భవన్ కోటగల్లిలో శనివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. దేశాన్ని రక్షించాలంటే బిజెపిని ఓడించాలన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేండ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు అమ్మేసిందని తెలిపారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్న కులగణన చేపట్టలేదన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్ర మోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతంపేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్టోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నగరంలోని వివిధ కాలనీల్లో బీజేపీని ఓడించాలని ప్రచారం చేశామన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్ ఎన్డీఏ శక్తులను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రెస్‌మీట్ లో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి, పీడీఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు విటల్, రమేష్ నాయకులు లలిత, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎం.సుధాకర్

చివరి రోజు హోరాహోరీగా ప్రచారం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో చివరి రోజు బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ షెట్కార్ ను గెలిపించాలని బిజెపి నాయకులు బి బి పాటిల్ ను గెలిపించాలని, బీఆర్ఎస్ నాయకులు గాలి అనిల్ కుమార్ ను గెలిపించాలని వారి వారి అభ్యర్థుల కోసం నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు.


ఇంటింటి ప్రచారం చేపడుతున్న నాయకులు

ఉపాధి హామీ కూలీల ఓట్లు కీలకం

నవతెలంగాణ-మద్నూర్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల గెలుపు కోసం ఉపాధి హామీ కూలీల ఓట్లే కీలకంగా మారాయి. ఉపాధి కూలీల ఓట్ల కోసం పార్టీల నాయకులు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి ఓట్లు అడిగారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ మూడు పార్టీల నాయకులు ఉపాధి కూలీల ఓట్ల కోసం పాట్లు పడుతున్నారు. మాకంటే మాకే ఓట్లు వేయాలని పార్టీ నాయకులు ఉపాధి కూలీలకు విన్నవించారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రచార గడువు ముగియంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు మూడు పార్టీల నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇక మిగిలిన 48 గంటల సమయం ఓట్లను ఎలా రాబట్టాలని దానిపై మూడు పార్టీల నాయకులు కసరత్తులు చేస్తున్నారు. ఉపాధి పనుల వద్ద ముమ్మర ప్రచారాలు నిర్వహించారు.

తూకం వేసిన ధాన్యం తరలించండి

- లారీలు రావడం లేదని రైతుల ఆందోళన
- తమ కష్టాలు తెలుసుకునే నాయకులే లేరని ఆవేదన
- తరలించాలని అధికారులు ఆదేశాలిస్తున్నా క్షేత్రస్థాయిలో అమలుకాని వైనం

నవతెలంగాణ-మాచారెడ్డి(కామారెడ్డి)

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే నాయకులే కానీ తమ కష్టాలు తెలుసుకునే నాయకులు ఎవరు రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తూకం వేసిన ధాన్యం సకాలంలో తరలించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని ఉమ్మడి మాచారెడ్డి మండలం మంతిని దేవనపల్లి గ్రామానికి చెందిన రైతులు శనివారం ఉదయం కామారెడ్డి, సిరిసిల్ల రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ప్రతిరోజు ధాన్యాన్ని రోజంతా ఎండబెట్టడం రాత్రి ధాన్యం తడిసిపోవడం జరుగుతుందని, అధికారులు లారీలు పంపక తమ ధాన్యం ఇక్కడి నుంచి వెళ్లడం లేదని దీని ద్వారా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. సొసైటీ చైర్మన్‌కు ఫోన్ చేసిన ఆయన ఫోన్ ఎత్తడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మొన్నటివరకు హమాలీలతో ఇబ్బంది పడ్డామని, ప్రస్తుతం హమాలీలు వచ్చి కాంటా చేసిన వాటిని తీసుకెళ్ళేందుకు వాహనాలను పంపడం లేదన్నారు.


రాస్తారోకో చేపట్టిన రైతులు

చుట్టుపక్కల గ్రామాలలో వడ్లు కాంట వేయడం ధాన్యం మిల్లులకు పంపించడం జరిగిందని తమ వద్ద మాత్రం ఆలస్యం చేస్తున్నారని తెలిపారు. ఉదయం ఎండబెట్టడం రాత్రి తడవడం ఇదే జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ ధాన్యాన్ని తరలించే విధంగా వాహనాలను పంపే ఏర్పాటు చేయాలన్నారు.

రైతుల ఆందోళనతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న మాచారెడ్డి ఎస్సై శ్రీనివాస్‌గౌడ్, రెవెన్యూ అధికారులు వచ్చి రైతులను సముదాయించి ధర్నాను విరమింప చేశారు. ఈ ధర్నాలో కామటి పెద్ద బాలయ్య, భూపాల్, మంతరాజు, కామటి మల్లేష్, బూస బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొత్త అరవింద్, శ్రీనిగౌడ్, ఒగ్గు లింగం, ఒగ్గు పరశురాం, పట్నం లింగం, బొడ్డు లింబాద్రి, భూస చంద్రం, జక్కుల నర్సింలు, కొండే శ్రీను, డాక్టర్ శ్రీనివాస్, తదిత రులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం వస్తున్నారు.. మా కష్టం కోసం రావడం లేదు

మంతిని దేవునిపల్లి రైతు కామటి పెద్ద బాలయ్య



కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలా రాజకీయ నాయకులు తమ వద్దకు ఓట్ల కోసం వస్తున్నారే తప్ప రైతుల కష్టం ఇలా ఉందని మీ వడ్లు కాంటా అయినా మిల్లులకు తరలి వెళ్లాలని ఏ ఒక్క రాజకీయ నాయకుడు తమను అడగడం లేదు. హమాలీలు లేక కొన్ని రోజులు ఇబ్బంది పడ్డాం. హమాలీలు వచ్చిన తర్వాత కాంటయిన నాలుగు రోజులకు లారీలో వేసుకొని వెళ్లడంతో రైస్‌మిల్ యజమానులు తరుగు తీస్తున్నారు. ఇక్కడి నుంచి ధాన్యం వెళ్లకపోవడంతో వర్షం పడి తడిచి ముద్దవుతుంది. ఇక్కడినుండే రాజకీయ నాయకులు తిరుగుతున్నారు కాని రైతుల కష్టాలు మాత్రం వారికి కనిపించడం లేదు.

సొసైటీ చైర్మన్ పట్టించుకోవడం లేదు

మామిదాల భూపాల్ రైతు



తాము వడ్లను ఆరబెట్టిన తర్వాత కాంటా అయిన తర్వాత సంచులు కుట్టిన తమ కేంద్రం నుంచి ధాన్యం తరలి వెళ్లడం లేదు. వర్షం పడి ధాన్యం తడిసిపోతుంది. నాలుగు రోజులకు ఒకసారి లారీలను పంపిస్తున్నారు. దీంతో హమాలీలు వెళ్ళిపోతామంటున్నారు. మేము లారీలను తొందరగా పంపించాలని చైర్మన్‌కు ఫోన్ చేసిన పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని తమ కష్టాన్ని అర్థం చేసుకొని లారీలను తొందరగా పంపించాలని అధికారులను కోరుతున్నాం.

తల్లీకొడుకు అదృశ్యం.. కేసు నమోదు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి


తల్లీకొడుకు (ఫైల్)

ఎల్లారెడ్డి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కుమ్మరి సంధ్య అనే వివాహిత అదృశ్యమైనట్లు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఆమె తల్లి ఫిర్యాదు చేశారని ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి సంధ్య(23)కి రుద్రారం గ్రామానికి చెందిన ప్రశాంత్‌తో వివాహం అయింది. ఈ దంపతులకు చైతన్య 15 నెలల కుమారుడు ఉన్నారు. వీరు రుద్రారం గ్రామంలో నివసిస్తున్నారు. మే 10వ తారీఖు నాడు సంధ్యకి ఆమె అత్తమ్మ అయిన లక్ష్మికి గొడవ కావడంతో అదే రోజు మధ్యాహ్నం అందాజ 12 గంటలకి తన కుమారుడైన చైతన్యను తీసుకొని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. ఆమె తల్లి అయిన వడ్ల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆమె ఇంట్లో నుండి వెళ్లే సమయంలో నీలి రంగు చీర, ఎరుపు రంగు బ్లౌజ్ ధరించిందని, చామన చాయ రంగు ఉండి, తెలుగు భాష మాట్లాడుతుందని, ఎక్కడైనా కనిపిస్తే ఎల్లారెడ్డి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మహేష్ కోరారు.

నీటి కుంటలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్


యువకుడి మృతదేహం

నాగిరెడ్డిపేట్ మండలం లోని అక్కంపల్లి గ్రామ శివారులో గల నీటి కుంటలో యువకుడు పడి మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్కంపల్లి గ్రామానికి చెందిన మంత్రి లక్ష్మణ్ (22) బర్రెలను మేపుతుండగా బర్రెలు నీటి కుంటలో దిగడంతో వాటిని ఒడ్డుకు చేర్చే ప్రయత్నంలో లక్ష్మణ్ కుంటలోకి దిగాడు. లోతు తెలియక ఈత రాక కుంటలోనే మునిగి మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. లక్ష్మణ్ పెంపుడు తండ్రి వెంకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-రామారెడ్డి


తెరిచి ఉన్న బీరువా

తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మద్దికుంట గ్రామానికి చెందిన ఓరుగంటి లక్ష్మణ్ ఇంటికి తాళం వేసి గురువారం బంధువుల ఇంటికి వెళ్ళగా, శనివారం ఉదయం ఇంటి వెనక తలుపు తెరిచినట్లు ఉండటంతో తల్లి గమనించి, కుమారునికి సమాచారం అందించారు. కుమారుడు వచ్చి చూస్తే, బీరువా తెరిచి 10 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ 25000 దొంగిలించినట్లు తెలిపారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

నవతెలంగాణ-సదాశివనగర్

ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాలతో బూత్ ఇన్‌చార్జిలను నియమించుకొని గ్రామాల్లోని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేపడుతున్నట్టు ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య శనివారం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడుతున్నామని ఎస్సీ బీసీ అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులతో భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ప్రమాదంలో భారత రాజ్యాంగం వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రాజ్యాంగాన్ని రక్షించుకుందామని, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

జోరుగా మద్యం పంపిణీ

నవతెలంగాణ-నిజాంసాగర్

మండలంలో ప్రచారం ముగియగానే ప్రలోభాలు తెరలేచాయి. గ్రామాలలో ఓటర్లకు మభ్య పెట్టే విధంగా జోరుగా మద్యం పంపిణీ షురూ చేసినట్టు స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో డోర్ టు డోర్ మద్యం బాటిళ్ల పంచుతున్నారు. ఎన్నికల ప్రచారం శనివారం ముగియడంతో నిబంధనలు తుంగలో పెట్టి మరి పంచుతున్నారని పలు గ్రామాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలువురి నాయకుల వద్దకు మద్యం చేరిందని, ఆదివారం రాత్రి సైతం పంపిణీకి ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు సమాచారం. అధికారులు మరింత అప్రమత్తంగా రాత్రి వేళల్లో సైతం తనిఖీలు చేపడితే పట్టుబడే అవకాశం ఉంది.

ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 13న సోమవారం జరగబోయే జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, అదేవిధంగా ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రాన్ని డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డిని ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల న్నారు.

అదేవిధంగా ఎన్నికల సామాగ్రి అందించే కేంద్రం వద్ద ఎలాంటి అంతరాయం లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ గారికి ఆదేశించారు. అనంతరం సలాబత్‌పూర్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. వాహనాల తనిఖీ రిజిస్టర్ మెయింటెనెన్స్ తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీకి సంబంధించిన రికార్డు లను పరిశీలించారు. జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి శ్రీనివాస్ రెడ్డి, మద్నూర్ మండల తహసిల్దార్ ఎం.డి ముజీబ్, పిట్లం, డోంగ్లి, పెద్ద కొడకాల్ తాసిల్దార్లు వేణు గోపాల్, రేణుక చౌహన్, దశరథం అదేవిధంగా నాయబ్ తాసిల్దార్ భరత్, ఎలక్షన్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ విజయ్, గిర్దవార్ శంకర్ ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో కాంగ్రెస్ కాలయాపన

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

నవతెలంగాణ-రామారెడ్డి/లింగంపేట్/సదాశివనగర్


మాట్లాడుతున్న సురేందర్

మోసపూరిత హామీలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి, ప్రజలను విస్మరించి కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ తో కలిసి శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిజెపి సాధ్యం గాని సంక్షేమ పథకాలను, కెసిఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయని అన్నారు. పది సంవత్సరాలు ఎంపీగా చేసి బిజెపి నుండి పోటీ చేస్తున్న బీబీ పాటిల్ నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, పనులు చేయక నిధులు వెనుకకు పోయాయని ఆరోపించారు. ఎన్నికల హామీలైన మహిళలకు రూ 2500, రైతుబంధు క్రింద రూ 15000, ఇవ్వలేదని, కాంగ్రెస్కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల కోసం కొట్లాడి, అభివృద్ధి చేసేది బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. 10 లక్షలతో రెండు బ్రిడ్జిలను ఏర్పాటు చేశామని, మండల కేంద్రంలో మురికి కాలువ నిర్మాణం చేపట్టకపోతే ధర్నాలు చేసి, మెడలు మంచి పనులు చేపిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరథ్ రెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, తుపాకుల రాజేందర్ గౌడ్, పడిగల శ్రీనివాస్, కాసర్ల రాజేందర్, పాల మల్లేష్, లిం బాద్రి నాయక్, భానూరి నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : లింగంపేట్ మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి గ్రామంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదని వివరించారు. బి ఆర్ ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు.

భారీ బైక్ ర్యాలీ..

సదాశివనగర్ : లోక్‌సభ ఎన్నికలలో బాగంగా శనివారం మండలంలోని పలుగ్రామల్లో బారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో జహీరాబాద్ అభ్యర్ధి గాలి అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జాజల సురేందర్, సదాశివనగర్ మండల అధ్యక్షుడు బొలిపల్లి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోవడంతోనే జీవన్‌రెడ్డి మాల్‌కు నోటీసులు



ఆర్టీసీ రీజియన్ మేనేజర్ కె.జానీరెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఆర్మూర్‌లోని బస్టాండ్ స్థలంలో నిర్మించిన జీవన్‌రెడ్డి మాల్ నిర్వహకులు బకాయిలు చెల్లించకపోవడంతోనే నోటీసులు జారీ చేసినట్టు ఆర్టీసీ అధికారులు స్పష్టంచేశారు. హైకోర్టు తీర్పు ఇచ్చిన వాటికనుగుణంగా బకాయిలు చెల్లించడం లేదని, అందుకే మాల్‌లో అనౌన్స్‌మెంట్ చేసినట్టు నిజామాబాద్ ఆర్టిసి రీజనల్ మేనేజర్ కే జానీ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్మూర్ బస్ స్టేషన్ సమీపంలోని 7059 చదరపు గజాల భూమిని విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) అద్దెకు ఇస్తూ ఒక ఒప్పందం చేసుకుంది అని, ప్రత్యామ్నాయ రెవెన్యూ పెంచుకునేందుకు గాను 33 సంవత్సరాలకు బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీవోటీ) కింద 01.06.2013న ఆ భూమిని లీజ్‌కు ఇచ్చినట్టు తెలిపారు. ఆ స్థలంలో ఒక షాపింగ్ మాల్‌ను ఆ కంపెనీ డెవలప్ చేసిందని, 2017లో విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి టేక్‌ఓవర్ చేసుకుని, షాపింగ్ మాల్‌కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీపెక్స్ గా పేరుపెట్టారు అని థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజ్‌కు ఇచ్చినట్టు తెలిపారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదు అని, 2015 అక్టోబర్ వరకు రూ.4.30 కోట్ల బకాయిను సంస్థకు పడింది అని, దీంతో అప్పుడే టెర్మినేషన్ ఆర్డర్‌ను సంస్థ జారీ చేసిందని, దీంతో రెండు పర్యాయాలు రూ.69 లక్షలను చెల్లించినట్టు పేర్కొన్నారు. మిగతా బకాయిలను చెల్లించాలని పలుసార్లు నోటీసులు పంపించినా స్పందించలేదు అని, గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయిలు ఉన్నాయని, మళ్లీ నోటీసులు జారీ చేయడంతో.. అక్టోబర్ లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించిందని, ఆ తర్వాత షోకాజ్ నోటీసులు పంపించడంతో గత ఏడాది డిసెంబర్‌లో విడతల వారీగా రూ.2.40 కోట్లను కట్టినట్టు తెలిపారు. షోకాజ్ నోటీసును సవాల్ చేస్తూ హైకోర్టును వారు ఆశ్రయించారు అని, టీఎస్ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారు అని తెలిపారు. ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అది ప్రజల డబ్బు అని స్పష్టం చేసిందని, బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థను ఆదేశించింది అని వివరించారు. నెల రోజుల గడువు పూర్తయిన మొత్తం బకాయిను ఆ కంపెనీ చెల్లించలేదు అని, ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఈ నెల 9వ తేదిన నోటీసులు ఇవ్వడానికి ఆర్టీసీ అధికారులు షాపింగ్ మాల్ కు వెళ్లారు. ఆ మాల్ లో థర్డ్ పార్టీ స్టాళ్లు ఉండటంతో వారికి సమాచారం ఇచ్చేందుకు మైక్‌లో అనౌన్స్ చేసినట్టు తెలిపారు.

కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-పిట్లం/మద్నూర్/రామారెడ్డి/లింగంపేట్/జుక్కల్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం మండలంలోని తిమ్మానగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న 6 గ్యారెంటీ పథకాలను గ్రామంలోని ప్రతి ఇంటింటికి అవగాహన వచ్చేలా కుటుంబ సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పిసిసి డెలిగేట్ కృష్ణరెడ్డి, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మండలంలోని చిన్న షక్కర్గా, సలాబత్‌పూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దిగంబర్ ఆధ్వర్యంలో శనివారం ఇరు గ్రామాల్లో ఇంటింటా ప్రచారాలను ముమ్మరంగా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగంబర్ ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలిపించాలని కోరారు. ఆ నాయకుని వెంట పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్

రామారెడ్డి : మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్ శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, ఎంపీటీసీ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కల్వకుంట్ల మదన్ మోహన్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితుడై, ప్రభుత్వంలో భాగస్వాములై ప్రజలకు సేవ చేసేందుకే కాంగ్రెసులో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో గిద్ద ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, అంబాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

లింగంపేట్ : లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం మండల కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ఇంటింటికి వెళ్లి నిర్వహించారు.. మండలంలోని లింగంపేట్ బోనాల్ మోతే నల్లమడుగు భవానిపేట్ శెట్టిపల్లి పోల్కంపేట్ ఆయా గ్రామాల్లో గ్రామము కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండల కాంగ్రెస్ నాయకులు జైరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

జుక్కల్ : మండలంలోని పలు గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌పాటీల్ అధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీకి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని మండల అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా వజ్రఖండిలో మాజీ ఎంపిటిసి రామ్, పలువురు వార్డు సభ్యులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంజీవ్ పటేల్ మాట్లాడుతూ.. జహిరాబాద్ ఎంపిగా సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి పార్ల మెంట్‌కు పంపిద్దామని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

మూగబోయిన మైకులు



- అంతుచిక్కని ఓటరు నాడి
- అభ్యర్థుల్లో టెన్షన్

నవతెలంగాణ-లింగంపేట్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది. మైకులన్నీ మూగపోయాయి. ప్రచార రథాలు అభ్యర్థుల కార్యాలయం వద్దకు చేరుకున్నాయి. పోలింగ్‌కు 48 గంటలు ఉండడంతో ప్రధాన పార్టీలు వేగం పెంచాయి. కాగా గంపగుత్త ఓట్ల కోసం అభ్యర్థులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. కుల సంఘాలు యువజన సంఘాలుతో మంతనాలు జరిపి తమ వైపు తిప్పుకోడానికి చర్చలు చేపడుతున్నారు.

మార్చి నెలలో ప్రారంభమైన పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ నుండి మొదలుకొని పార్టీల ప్రచారం కొనసాగింది. నామినేషన్ అనంతరం ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులను ప్రకటించడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఈ నేపథ్యంలో 25 రోజులపాటు ప్రచారం కొనసాగింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేపట్టారు. ఒక్క క్షణం వృథా చేయకుండా ప్రచారంలో మునిగిపోయారు. నెలరోజులపాటు గ్రామాలను మారుమూల ప్రాంతాలను గిరిజన తండాలను చుట్టుముట్టిన అభ్యర్థులు ప్రధాన సభలో కార్నర్ మీటింగులు, బహిరంగ సభలు ఏర్పాటు చేసి పోటాపోటీగా ప్రచారం నిర్వహించి కార్యకర్తల్లో జోష్ నింపారు. అదేవిధంగా గ్రామాల్లో బైక్ ర్యాలీలు, ఇంటింటా ప్రచారం నిర్వహించి ఓట్లను ఆకట్టుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, జూకల్, ఆందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రచారం ప్రధాన పార్టీలు పోటాపోటీగా నిర్వహించాయి.

చివరి రోజులకి కీలకం..

ఈ నెల 13 సోమవారం పోలింగ్ జరుగుతుండడంతో ఆయా పార్టీల బరిలో ఉన్న అభ్యర్థులుల్లో టెన్షన్ మొదలైంది. కంటిమీద కునుకు లేకుండా ప్రచారం సాగించారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళా ఓటర్లు యువ ఓటర్లు లింగయ్య మునుర్కాపు ముదిరాజ్, ముస్లిం ఓట్లు కీలకం కావడంతో ఈ నేపథ్యంలో మీరు ఓట్ల తమ వైపు తిప్పుకోవడానికి అభ్యర్థులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల వారిగా కుల సంఘాలతో మంతనాలు జరిపి వారికి హామీల వర్షం కురిపిస్తున్నారు. తాము గెలిస్తే అన్ని విధాల సహకరిస్తామని కమ్యూనిటీ భవనాలు, ఆలయాలు వాటిని నిర్మిస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. చివరి నాలుగు రోజులు కీలకం కావడంతో బరిలో ఉన్న అభ్యర్థులు అన్ని రకాలుగా ఓటర్లను ఆకట్టుకోవడానికి హామీల వర్షం కురిపిస్తున్నారు.

అంతుచిక్కని ఓటర్ నాడీ..

గత అసెంబ్లీ ఎన్నికల్లో పోలిస్తే పార్లమెంటు ఎన్నికల్లో మాత్రం ఓటర్ని ఇప్పటివరకు అంతు చిక్కడం లేదు గ్రామాల్లో విధిగినంగా ఓటర్ని అడిగి అనిపిస్తుంది. ప్రజలు ఎవరికి పట్టం కడతారో ఇప్పటివరకు స్పష్టత రాలేదు. కొన్ని గ్రామాల్లో ప్రచారం కూడా జరగలేదు. ఆయనప్పటికిని ఓటర్లు ఎవరికోటేస్తారని బయటకు చెప్పకుండానే క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గ్రామాల్లో ఎవరిని ఓటు అడిగిన గెలిచేవారికి ఓటేస్తామని, ఇష్టం ఉన్నవారి కోటేస్తామని, మధ్యమందును ఇప్పటివరకు ఇవ్వలేదని, డబ్బు ఇవ్వలేదని, ఓటరు తీర్పు చెప్పడంతో ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారని సందేహాలు నెలకొన్నాయి. ఓట్లు వేస్తామని సమాధానం ఇస్తే తప్ప స్పష్టత ఇవ్వకపోవడంతో ఓటర్ నాడీ అంతు చిక్కకుండా పోతుంది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | మే 12, 2024 | www.navatelangana.com

పోచారంలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి
మండలంలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నీరడి రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటిటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. చేతిగుర్తుకు ఓటువేసి జీవన్‌రెడ్డిని గెలిపించుకుందామని ఆయన ఒటర్లతో అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ నాయకుల చేరిక


కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-ముప్కాల్
మండలంలోని నాగంపేట్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మేడిపల్లి ముత్యంరెడ్డి ఆయన అనుచరులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో రాజు, భోజారెడ్డి, గంగారెడ్డి, జీయం.రెడ్డి తదితరులున్నారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న పథకాలను చూసి పార్టీలోకి చేరారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముత్యంరెడ్డి, కాంగ్రెస్ పార్టీల్ల సీనియర్ నాయకులు ముస్కు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప ప్రాజెక్ట్

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-మోపాల్
పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప ప్రాజెక్ట్ నిర్మాణం చేపడతామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. శనివారం పార్లమెంట్ ఎలక్షన్‌లో భాగంగా మండలంలోని మంచిప్ప గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్ద ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా మంచిప్ప, మంచిప్ప పరిసర ప్రాంతాలకు భయాందోళనకు గురిచేస్తున్న సమస్య అయిన 21 ప్యాకేజ్ రీ డిజైన్‌కు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రైతులకు తమ పార్టీ, తాను సంపూర్ణంగా మద్దతు తెలిపి బాసటగా నిలిచామని గుర్తుచేశారు. 'మీరు జైలుకెళ్తే మీపైన కేసులు కూడా అయిన సందర్భాలున్నాయి. మీ విన్నపం మేరకు మా ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాడు పాదయాత్రలో భాగంగా మంచిప్ప గ్రామానికి తీసుకువచ్చాను. మీ అందరి ముందర రేవంత్‌రెడ్డి కాలేశ్వరం 21 ప్యాకేజ్ పాత డిజైన్ ప్రకారమే నిర్మించి మిగతా ప్రాంతాలకూ సాగునీరు అందిస్తామన్నాని చెప్పారు'. అని తెలిపారు. అదేవిధంగా తమ ప్రభుత్వం వచ్చిన 100 రోజులలోనే ఐదు గ్యారంటీలను అమలుపరచి ప్రజల మన్ననలను పొందిందని, ముఖ్యంగా మహిళలకు రవాణా కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. అదేవిధంగా పేద బడుగు వర్గాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్ల వరకు ఇచ్చామని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ రామనామంతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తుందని, మనం ప్రాచీన కాలం నుంచి ఈ బీజేపీ పుట్టనప్పటి నుంచి రాముడిని పూజిస్తున్నామని స్పష్టంచేశారు. బీజేపీ హిందూమతం పేరుతో రాజకీయం చేయాలని చూస్తుందని, ప్రజలు ఇది గమనించి బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో పంచ్‌న్యాయ్‌లో భాగంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత హిస్సేదారి న్యాయ్ ద్వారా సామాజిక, ఆర్థిక కులగణన చేయడం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్ల కల్పనపై 50శాతం సీలింగ్ తొలగింపు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కోసం స్పెషల్ బడ్జెట్ కేటాయించడం, గిరిజన జల్ జంగల్ జమీన్‌పై చట్టబద్ధహక్కులు కల్పించడం, గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను షెడ్యూల్డ్ ఏరియాలో గుర్తింపు కల్పించడం, కిసాన్ న్యాయ్ ద్వారా రైతులకు స్వామినాథన్ ఫార్ములా ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర చట్టబద్ధత కల్పించడం, రుణమాఫీ కోసం కమిషన్ ఏర్పాటు చేయడం, పంట నష్టపోయిన 30 రోజుల్లో బీమా పరిహారం చెల్లింపు గ్యారెంటీ కల్పిస్తూ రైతులు లబ్దిపొందేలా ఎగుమతి, దిగుమతి విధానం కల్పించడం, వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ మినహాయింపు కల్పిస్తామన్నారు. ఉపాధి హామీలో రోజు కూలీ కనీసం రూ.400 తగ్గకుండా ఉండే విధంగా చట్టాన్ని తయారు చేస్తామన్నారు. పట్టణాలలో కూడా ఉపాధి హామీ అమలు పరుస్తామన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు జీవిత బీమా, యాక్సిడెంట్ బీమా ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాలు చేపట్టడం, యువ న్యాయ ద్వారా కేంద్రాన్ని ప్రభుత్వంలో 30లక్షల ఉద్యోగాల భర్తీ, యువతకు ఏడాది అప్రెంటిస్‌షిప్ - ఏడాదికి లక్ష రూపాయలు నెలకు రూ.8500 చెల్లింపు, పేపర్ లీక్ అరికట్టేందుకు కఠినమైన చట్టం తీసుకురావడం, గిగ్‌వర్కర్ల సామాజిక భద్రతకు చర్యలు చేపట్టడం, యువత స్టార్టప్ కోసం ఐదు వేల కోట్ల నిధి కేటాయిస్తామన్నారు. నారీ న్యాయ ద్వారా ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళకు ఏడాదికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేటాయించడం, ఆశా, అంగన్వాడీ, మిడ్ డే మీల్ వర్కర్స్, డబుల్ శాలరీ కాంట్రిబ్యూషన్ చేయడం, మహిళల హక్కుల రక్షణ కోసం అధికారి మైత్రి ఏర్పాటు చేయడం, వర్కింగ్ విమెన్ కోసం సావిత్రిబాయి పూలే పేరుతో హాస్టల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలన్నా, ప్రజల ఆరోగ్యాలు మెరుగుపడాలన్నా కాంగ్రెస్ పార్టీని బలపరిచి రాహుల్‌గాంధీని ప్రధాని చేయడానికి జీవన్‌రెడ్డిని గెలిపించేందుకు చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షులు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సాయిరెడ్డి, ముత్యంరెడ్డి, బాడ్సి సింగిల్‌విండో చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి, రాజేష్, వెంకట్రాం, సాయిరాం, గంగాప్రసాద్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించండి



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ముప్కాల్
చైతన్య నెహ్రూ యువజన సంఘం చైర్మన్ అంజయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. ఇటీవల నూతనంగా నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముప్కాల్ వాసి.. జాతీయ కబడ్డీ క్రీడాకారులు కె.గంగాధర్ (కబడ్డీ గంగాధర్), జాయింట్ సెక్రెటరీగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పీడీ రాజ్‌కుమార్ (రాజేశ్వర్)లు ఎన్నికైన సందర్భంగా శనివారం ఉదయం ఇరువురిని ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలన్నారు. గ్రామీణ, మండల స్థాయి క్రీడాకారులను జిల్లా స్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చైతన్య నెహ్రూ యువజన సంఘం చైర్మన్ అంజయ్య, సెక్రటరీ గద్దల గంగారాం, సభ్యులు మోతె గంగారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు గోపీనాథ్, పుష్పనాథ్, శ్రవణ్, కనకయ్య, 70 మంది సంఘం పెద్దలు ద్యావతి శివలింగం, టి.సాయన్న, గొర్రె చిన్న రాజన్న, రాజన్న, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పడాల రాములు వర్ధంతి


కామ్రేడ్ రాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్
కామ్రేడ్ పడాల రాములు 22వ వర్ధంతిని శనివారం సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని పాన్‌గల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కామ్రేడ్ పడాల రాములు ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక ఫాసిస్టు మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ పడాల రాములు వ్యవసాయ కార్మికుల కూలీ రేట్ల పెంపుదలకై, రైతాంగ సమస్యల పరిష్కారానికై పార్టీ పిలుపులో భాగంగా నిజాంసాగర్ నీళ్లకై, ఎన్ఎస్ఎఫ్ భూ పోరాటంలో చురుకైన పాత్రను పోషించారని, ఆయన చేసిన సేవలను బోధన్ పట్టణంలో, గ్రామాలలో ప్రజలు మరువలేకున్నారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటాల స్ఫూర్తితో నేడు దేశంలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి జి.సీతారాం, డి.పోశెట్టి, నాగయ్య, మల్లవ్వ, పార్వతి, లక్ష్మీ, గంగామణి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం

- ఆరు గ్యారంటీలపై అవగాహన


కూలీలతో మాట్లాడుతున్న వినయ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్
మండలంలోని ముల్లంగి(బి), బొంకన్‌పల్లి, గొట్టుముక్కల, గంగరమంద, ధర్మోరా, రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి పి.వినయ్‌కుమార్‌రెడ్డి విస్తృతంగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వివరించారు. ఇప్పటికే మూడు గ్యారంటీలైనా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, రూ.500లకే గ్యాస్ అమలు చేస్తున్నామని తెలిపారు. మిగతా మూడు గ్యారంటీలు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు ఎన్నికల తరువాత అమలు చేస్తామని తెలియజేశారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మాత్రమే గ్రామాల్లో ఉందని, కాంగ్రెస్ వేస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటువేసి తాడిపత్రి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవిప్రకాష్, సొసైటీ చైర్మన్ బుర్రోల్ల అశోక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ దయాకర్, మాజీ జడ్పీటీసి గోపాల్ నగేష్, మాజీ సర్పంచ్ ప్రవీణ్, అమందు రాము, మోతే రాజేశ్వర్, దారం నరేందర్, నరేష్, ఒడ్డేన్న, నాజిరొద్దీన్, ప్రమోద్, అలల్ సాయిలు, సంపత్, మౌలానా, నక్క, సురేష్, జంకంపెట్ సాయిలు, దేవన్న, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత హామీలకు నమ్మకండి


మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

నవతెలంగాణ-బోధన్
తాను ఎమ్మెల్యేగా చేసినప్పుడు బాన్సువాడ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి ఎంతో అభివృద్ధి చేశానని అలాగే మళ్లీ ఎంపీగా గెలిపిస్తే పార్లమెంటులో మీ అందరి సమస్యలు లేవనెత్తి నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు తెస్తానని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం ఆయన సాలూర మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిర్వహించిన రోడ్ షోలో, కుమ్మన్‌పల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు నెలలైనా అమలు చేయలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా ఎంతో అభివడద్ధి చేశారని తెలిపారు. నేడు రైతులకు, నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ఎందరో ఇబ్బందులు పడుతున్నారని వివరించాఉ. బిజెపి ఎంపీ ధర్మపురి అరవింద్ మోసపూరిత హామీలతో ఎంపీగా గెలిచి జిల్లాకు ఆయన చేసిందేమీ లేదని అన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి ధర్మపురి అరవింద్‌ను ఎంపీగా గెలిపించారని అలాంటి మోసగాళ్ల మాటలు నమ్మవద్దని అన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి మంజీరా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టానని అలాగే బోధన్ నియోజకవర్గంలో డి-47 నిజాంసాగర్ కెనాల్‌ను అభివృద్ధి చేసినట్లు ఆయన వివరించారు. సాగర్ కెనాల్ లైనింగ్ పనులను 80 కోట్లతో చేశానన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులుగా ఉన్న బుద్దె రాజేశ్వర్ అకాల మరణం చెందడం పార్టీకి తీరని లోటని, ఆయన అభిమానులుగా బీఆర్ఎస్‌ను ఆదరించాలని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, ఆయేషా ఫాతిమా, వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, సాలూర ముఖ్య నాయకులు వెంకటిపటేల్, నూర్ అహ్మద్, అమీర్, చింతం నాగయ్య, దత్తు నాయకులు పాల్గొన్నారు.

ఉష్శ్రీ విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత


ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని బోర్గం సమీపంలోనున్న ఉష్శ్రీ పాఠశాలలో గతంలో చదివి వెళ్లిన విద్యార్థులు వివిధ పాఠశాలల్లో ఉత్తమ ర్యాంకులను సాధించగా వారికి రిలయన్స్ కంపెనీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసపత్రాలు అందజేసినట్టు పాఠశాల కరస్పాండెంట్ రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. శనివారం రిలయన్స్ మేనేజర్ రాజేష్, సాయిలు తమ పాఠశాలలో విద్యను అభ్యసించి వెళ్లిన హరిణి, పరేహా, మహీన్, సోహెబ్‌కు వినతిపత్రాలను అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నసీరుద్దీన్, రిలయన్స్ కంపెనీ మేనేజర్ రాజేష్, సాయిలు తదితరులున్నారు.

ఉప్లూర్‌లో ఉపాధి పని ప్రదేశంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని ఉప్లూర్‌లో శనివారం ఉదయం స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ పని ప్రదేశంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ బంగారు తెలంగాణగా ఉండేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ ప్రజల బతుకులు ఆగమయ్యాయని తెలిపారు. 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను నమ్మించి గొంతు కోసినంత పనిచేశారన్నారు. డిసెంబర్ 9న ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేందుకు నిర్ణయం తీసుకుంటామని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచిపోయాడన్నారు. డిసెంబర్ 9న ఉదయం 10:30 గంటలకు రైతు రుణమాఫీపై సంతకం చేస్తానన్న రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు ఆగస్టు 15 తేదీలోగా రైతులకు రెండులక్షల రుణమాఫీ చేస్తామని రైతులను వంచనకు గురిచేశాడన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలోని 13 అంశాలలో కేవలం రెండు మూడింటిని మాత్రమే అది కూడా ప్రభుత్వంపై భారం పడని పథకాలను ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వంచనను ప్రజలు గమనించాలని, 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అవారీ మురళి, నాయకులు బద్దం భాస్కర్‌రెడ్డి, అవారి గంగారెడ్డి, రవీందర్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయం

- మంగళ్‌పహాడ్ ఎంపీటీసీ అరుగుల వనజ నాగరాజు


ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఎడపల్లి
బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయమని మంగల్‌పహాడ్ ఎంపీటీసీ అరుగుల వనజ నాగరాజు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని మంగల్‌పహాడ్ గ్రామంలో నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత 10 సంవత్సరాలు పరిపాలన చేసిన కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేశారని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు హుస్సేన్, ఎడపల్లి బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాణిక్యాల సురేష్‌గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- నిజామాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


మాట్లాడుతున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

నవతెలంగాణ-రెంజల్
నిజామాబాద్ జిల్లా ప్రజలు తనను ఆశీర్వదించి తమ అమూల్యమైన ఓటును కారుగుర్తుకు వేసి తనను గెలిపిస్తే జిల్లా అభివృద్ధికి తోడ్పడుతానని పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. శనివారం మండలంలోని సాటాపూర్ ఖదీర్ పటేల్ స్వగృహంలో ఆయన బీఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను కలిసి మాట్లాడారు. ఆరుగ్యారెంటీ పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా ఉన్న అరవింద్ జిల్లాకు చేసిందేమీ లేదని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో హామీలు ఇచ్చిన అరవింద్ పసుపు బోర్డు, గల్ఫ్ బోర్డు, సిల్క్ డెవలప్మెంట్, షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం వంటి హామీలతో ముందుకు వచ్చి ఏ ఒక్కటి పూర్తి చేసిన సందర్భాలే లేవని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి మూడో స్థానానికే పరిమితం అవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దాదన్నగారి విట్టల్‌రావు, వీజీగౌడ్, గిర్దావర్ గంగారెడ్డి, రెంజల్ మండలాధ్యక్షులు శేషుగారి భూమారెడ్డి, ఖదీర్ పటేల్, రఫిక్, కందకుర్తి ఎంపీటీసీ అసాద్ బేగ్, వికార్ పాషా, ఎంపీటీసీ అహ్మద్, గోపాల్ రెడ్డి, కాశం సాయిలు, రాఘవేందర్, కురుమే సాయిలు, బైండ్ల రాజు, ఫిరోజ్ ఉద్దీన్, అవేజ్, తదితరులు పాల్గొన్నారు.

రెండో వార్డులో ఇంటింటికి ప్రచారం


ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్
పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మున్సిపల్ కౌన్సిలర్, న్యాయవాది సంగీతా ఖాందేష్ ఆధ్వర్యంలో పట్టణం 2వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ చేతిగుర్తుకు ఓటువేసి, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నిజామాబాదు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం నమూనా బ్యాలట్ చూయిస్తూ 3వ నెంబర్ బటన్ నొక్కాలని, చేతు గుర్తుకు ఓటువేయాలని సంగీతా ఖాందేష్ కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మక్కల సంతోష్, బండారి నరేశ్, సుధాకర్, బండారి శ్రీనివాస్, రాజశేఖర్, వెంకటేష్, సాయి, సంజీవ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన యువకులు సుశీల్, రమేష్, రాహుల్, నవీన్, అన్వేష్, శ్రీకాంత్, జగదీష్‌లు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ సర్పంచ్ భానుప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ క్యాతం దేవేందర్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన పలువురు

బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మండలంలోని సారంగాపూర్ డివిజన్ నెంబర్ 13లో బీఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అశోక్ బోడాస్, మహిపాల్, నారాయణ, డి.మల్లేష్, వెంకటేష్, మారుతి, సయ్యద్ షబ్బీర్, మహిపాల్, మారుతి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నిర్భయంగా ఓటు వేయండి

- పోలీసు ఉన్నతాధికారుల సూచన
- పలు మండలాల్లో పోలీసు కవాతు

నవతెలంగాణ-విలేకరుల బృందం

ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని పోలీసు ఉన్నతాధికారులు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం పలు మండలాల్లో పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు.

భీంగల్ : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ ప్రశాంతంగా జరగాలని కోరుతూ భీంగల్ సిఐ నరేష్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ప్రత్యేక పోలీసు బలగాలు, సివిల్ పోలీసులతో కవాతు నిర్వహించారు. ప్రజలు తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా వినియోగించుకోవాలని అలాగే పోలింగ్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కవాతు కృషి స్కూల్ నుండి బస్టాండ్ మీదుగా ప్రధాన వీధులలో కొనసాగింది. ఈ కవాతులో ఎస్సై హరిబాబు, ప్రత్యేక పోలీస్ బలగాలు, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు స్వచ్ఛత వాతావరణంలో ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రజల్లో ధైర్యం కల్పించేందుకు శనివారం మండల కేంద్రంలో పోలీస్ కవాతును నిర్వహించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు తగిన భద్రత చర్యలు చేపట్టినట్లు ప్రజలకు విశ్వాసం కలిగించేందుకు స్థానిక పోలీసులతో స్పెషల్ పోలీస్ సిబ్బంది కమ్మర్‌పల్లిలో కవాతు నిర్వహించారు. మండల కేంద్రంలో హాసకొత్తూర్ బైపాస్ ఎక్స్‌రోడ్డు నుంచి గ్రామ వీధులలో కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఈ పోలీస్ కవాతు కొనసాగింది.



భీంగల్: పోలీస్ కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఏర్గట్ల : ఎన్నికల్లో నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఏర్గట్ల మండల కేంద్రంలో సీబీసీఐడి సిఐ ఆంజనేయులు, ఏర్గట్ల ఎస్సై మచ్చేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలు గొడవలు, అల్లర్లకు దిగవద్దని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్కొండ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పౌరులలో విశ్వాసాన్ని పెంపొందించడానికి కవాతు నిర్వహిస్తున్నామని ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి తమ ఓటు వినియోగించుకోవాలని బాల్కొండ ఎస్సై ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ ఎస్సై భాస్కరాచారి, మెండోరా ఎస్సై శ్రీనివాస్ యాదవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



బాల్కొండలో...

ముప్కాల్ : ముప్కాల్ మండల కేంద్రంలో పోలీసు శాఖ సిబ్బంది శనివారం సాయంత్రం 'పోలీసు కవాతు' కార్యక్రమం చేపట్టారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ప్రజలకు ఎన్నికల నియమావళిని తెలిపేలా కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో ముప్కాల్, బాల్కొండ, మెండోరా ఎస్ఐలు భాస్కరా చారి, గోపి, శ్రీనివాస్ యాదవ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి

- పలు గ్రామాలలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న నాయకులు

కార్మిక ప్రజావ్యతిరేక నరేంద్రమోడీ బిజెపి పార్టీని ఓడించాలని ఐ.ఎఫ్.టి.యు ప్రధాన కార్యదర్శి దాసు కార్మికులకు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. శనివారం మండలంలోని మంథని, అమ్దాపూర్, పిప్రి గ్రామాలలో బీడీ కార్ఖానాల వద్ద ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ.. కార్మికులు పోరాడి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలు రద్దుచేసి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను బిజెపి ప్రభుత్వం తెచ్చిందని ఆయన తెలిపారు. దేశంలోని 45 కోట్ల మంది అనేకసార్లు సమ్మెలు చేసినా పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఎన్నికల్లో కు టీర పరిశ్రమలను, స్వదేశీ పరిశ్రమలకు బాసటగా నిలుస్తానని హామీనిచ్చిన మోడీ, సిగరెట్ బహుళ జాతి కంపెనీల ప్రయోజనాలు కాపాడటానికి బీడీ పరిశ్రమను దెబ్బతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీడీ పరిశ్రమపై ఆధారపడిన కోటిన్నర మంది ఉపాధి కోల్పోయి ఆకలితో బాధపడే పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. కార్మిక సమస్యలను పరిష్కరించాలని, ఆందో ళన చేస్తే అక్రమ అరెస్టులు తప్పుడు కేసులు బనాయించి జైల్లో నిర్బంధిస్తు న్నారని ఆయన అన్నారు. అందుకే కార్మిక వ్యతిరేక బిజెపి, నరేంద్రమోడీని ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని దాసు బీడీ కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ, ప్రిన్స్, లక్ష్మి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన రాష్ట్ర గల్ఫ్ జేఏసీ చైర్మెన్

నవతెలంగాణ-ఏర్గట్ల

ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో రాష్ట్ర గల్ఫ్ జేఏసీ చైర్మెన్ గుగ్గిళ్ళ రవిగౌడ్ శనివారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గల్ఫ్ వలస కార్మికు లకు చేసిందేమీ లేదని అన్నారు. గల్ఫ్ బోర్డు అని చెప్పి మోసం చేశారని తెలి పారు. గల్ఫ్ కార్మికుల కష్టనష్టాలు గుర్తించి రేవంత్‌రెడ్డి గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకుంటామన్నారని, కావున ఈ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి జీవన రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిని దెబ్బతీస్తున్న బీజేపీని ఓడించండి

- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్న



ప్రచారం చేస్తున్న సిపిఐ(ఎంఎల్) నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశ ప్రజల ఉపాధిని దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ఈసారి ఓడించాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపన్న పిలుపునిచ్చారు. శనివారం పార్లమెంట్ ఎన్నికలో ప్రచారంలో భాగంగా మండలంలోని మెంట్రాజ్‌పల్లి, ఘనపూర్ గ్రామ ఉపాధి కూలీలు పనులు చేసే చోట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల పాపన్న మాట్లాడుతూ.. గత పదేండ్ల నుంచి పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు ఉపాధిని దూరం చేస్తుందని విమర్శించారు. అన్ని ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేసి, దేశ సంపదనంతా కొందరు బడాపెత్తందారుల చేతుల్లోకి వెళ్లిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులను చేసిందని, ఈసారి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మరోసారి బిజెపి ప్రభుత్వం వస్తే రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్తున్నారని దానికోసం ఈసారి ఇండియా కూటమికి ఓటు వేసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాసరి సాయినాథ్, దేవస్వామి, గంగాధర్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తానాకుర్ది గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేల్పూరు కిషన్ కుమారుడు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని శనివారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మాజీ వింద్కో చైర్మన్ సూర్యరెడ్డితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. వారి కుటుంబానికి అండగా ఉంటామని, ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించాలని వారికి తెలియపరిచారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, తనకుర్ది మాజీ సర్పంచ్ కూచన్‌పల్లి జలంధర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నాయకులు

నవతెలంగాణ-బోధన్

బహుజన్ సమాజ్ పార్టీ బోధన్ అసెంబ్లీ ట్రెజరర్‌గా వ్యవహరించిన పోతురాజు సుభాష్ శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రమోద్ ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. మాల కులాల యునైటెడ్ ఫోరం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నందున, తాను బీఎస్పీ పార్టీతో పాటు మాల కులాల యునైటెడ్ ఫోరం దానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉండడంతో ఫోరం నిర్ణయానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పార్టీలో చేరినట్లు సుభాష్ తెలిపారు. అలాగే బిజెపి పార్టీ ముఖ్య కార్యకర్తగా పేరుపొందిన మల్లారం దత్తు శనివారం కౌన్సిలర్ శరత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారు ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు.

బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని బట్టాపూర్, తడపాకల్, గుమ్మిర్యాల్, నాగేంద్రనగర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్‌రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ ఎన్నికల్లో జీవన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి, నాయకులు జింక అనిల్, బెజ్జారం భాను, సంజీవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానించిన ఆక్స్‌ఫర్డ్ ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ శివారులోని గాంధీనగర్‌లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పదవ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి జక్రాన్‌పల్లి మండల విద్యాశాఖ అధికారి ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు తమ ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని అకుంఠిత దీక్షతో కృషిచేయాలని అన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే సాధ్యం కానిది లేదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు 10 జిపిఏ సాధించుటకు అలాగే 100శాతం ఉత్తీర్ణత సాధించుటకు కృషిచేసిన పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, విద్యార్థులకు మద్దతుగా నిలిచిన వారి తల్లిదండ్రులు అభినందనీయులని ఆయన అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా ఏ సబ్జెక్టుల్లో అత్యంత ప్రతిభ కలిగి ఉంటారో ఆ సబ్జెక్టుని ఎంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమపిల్లలు ఎంచుకున్న కోర్సులో చేర్పించి వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల పాలనాధికారి పద్మ, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

మండలంలో 144 సెక్షన్ అమలు

- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకారం అందించాలి
- నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు : ఎస్ఐ విక్రమ్

నవతెలంగాణ-ధర్పల్లి

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండలంలో 144 సెక్షన్ అమలులో ఉందని, ఇందుకు ప్రతిఒక్కరూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్ఐ విక్రమ్ శనివారం తెలిపారు. ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలున్నందున ఎలక్షన్ కమిషన్ గైడ్‌లైన్స్ ప్రకారం సీపీ నిజామాబాద్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. 11.05.2024 సాయంత్రం 6 గంటల నుంచి 14.05.2024 ఉదయం 6 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. సెక్షన్ 144 అమలులో ఉన్నందున 5గురు అంతకంటే ఎక్కువగా వ్యక్తులు గుమిగూడి ఉండవద్దని సూచించారు. పోలింగ్ డే 13.05.2024న ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ పార్టీకి చెందిన వారైనా కూడా 200మీటర్ల లైన్ బయట కానీ, ఇంకా ఎక్కడ కూడా టెంట్లు వేయవద్దని, ఓన్లీ ఒక టేబుల్ 2 చేర్లు మాత్రమే వేసుకోవచ్చునని తెలిపారు. గొడుగులు వేసుకోవచ్చునని వివరించారు. పార్టీ గుర్తులు, పార్టీ కండువాలు, పార్టీ టోపీలు ధరించి ఉండవద్దని, ఇతర నియోజకవర్గాలకు చెందిన వ్యక్తులు ధర్పల్లి మండలంలో ఉండడం నిషేధమని తెలిపారు. ఫంక్షన్ హాల్స్‌లో, కమ్యూనిటీ హాళ్లలో, గెస్ట్‌హౌస్‌లలో ఇతర నియోజకవర్గ ప్రజలను ఉంచవద్దని, వైన్‌షాప్స్, కల్లు దుకాణాలు మూసి వేయాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) నుంచి 200 మీటర్స్ దూరం లోపల గల ఇండ్లలో ఆ ఇంటి వారు తప్ప ఇతరులు ఉండవద్దని తెలిపారు. పోలింగ్ డే 13.05.2024న పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్)లోనికి మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్స్‌కి అనుమతి లేదని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేసే వారు మొబైల్ ఫోన్‌ను తీసుకొని రావొద్దని పేర్కొన్నారు. టెంట్‌హౌస్ ఓనర్లు ఎవరు కూడా ఏ రాజకీయ పార్టీల వారికి కూడా పోల్ డే రోజున పోలింగ్ బూతుల బయట వేయడానికి టెంట్లు ఇవ్వకూడదని, పై నిబంధనలు ఎవరైనా అతిక్రమించినచో చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్టు పేర్కొన్నారు.



కవాతులో పాల్గొన్న పోలీసులు

అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది థర్డ్ ర్యాండమైజేషన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో శనివారం పూర్తి చేశారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్‌లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జగిత్యాల కలెక్టర్ యాస్మీన్ బాషాలు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రక్రియలో పాల్గొన్నారు. సాధారణ పరిశీలకులు ర్యాండమైజేషన్‌ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంటులోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్‌చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించినట్టు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను, ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,, ఎన్ఐసి అధికారి రవికుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.



ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న అధికారులు

ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపించిన ఫాతిమా

- వ్యక్తిగత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

గత అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో ఓటమి చెందిన మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ఓటమి అనంతరం ఆయన కుటుంబంతో తన వ్యక్తిగత పనుల నిమిత్తం విదేశాలకు వెళ్లిపోయారు. ఈ క్రమంలో కొన్ని రోజులు కార్యకర్తలకు, నాయకులకు ఆదుకునే నాయకుడు లేక భరోసా కల్పించే నాయకుడు లేక బీఆర్ఎస్ పార్టీ బోధన్‌లో ఉందో లేదో అన్న సందేహాలు కలిగాయి. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికలు సమీపించడంతో తాను కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటానని భరోసానిస్తూ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సతీమణి ఆయేషా ఫాతిమా బోధన్‌లో కార్యకర్తలకు కలుసుకున్నారు. దాంతో ఎంపీ ఎన్నికల సందర్భంగా ఆమె కార్యకర్తలను పార్టీ శ్రేణులను వెంటబెట్టుకుని గ్రామాలలో మండలాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బోధన్ బీఆర్ఎస్ పార్టీకి తాను అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ జనాల్లోకి వెళ్లారు. అలాగే తాను మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తానని కార్యకర్తలకు భరోసానిచ్చారు. బోధన్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయింది అనుకున్న వారికి నేనున్నానంటూ ఆయేషా ఫాతిమా రావడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొంతమంది పార్టీకి దూరమవుతున్న ఆమె తన పని తాను చేసుకుంటూ కార్యకర్తలు అండగా నిలిచారు. ఏదేమైనా బోధన్ బీఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకుని వచ్చేలా ఆమె ఇప్పటి నుంచి కృషి చేస్తున్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఫాతిమా

ఓటింగ్ కోసం 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా చూపొచ్చు

- కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈ నెల 13న జరగనున్న నిజామాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నిక సందర్భంగా ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు 13 రకాల కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ కార్డు, ఆధార్‌కార్డు, ఎం.ఎస్.ఆర్.ఇ.జి.ఎస్ జాబ్ కార్డు, ఫోటోతో ఉన్న పోస్ట్ ఆఫీస్, బ్యాంక్ పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డ్, లేబర్ గుర్తింపు కార్డు, ఇండియన్ పాస్‌పోర్ట్, ఫోటోతో ఉన్న పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంచే జారీచేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికా రిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డు, ఈ కార్డులలో ఏ ఒకదానిని చూపించి అయినా ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

PUBLIC NOTICE

This is to inform to the general public that my client Sri. Dr. Gujjeti Naveen Kumar S/o Bhoomaiah, aged about (44) Years, Occ : Medical Practitioner, R/o Flat No.203, 3rd Floor, Lalitha Residency, Pusala Gally, Nizamabad is intending to purchase the schedule of property from Dr. Velmala Ravali D/o Velamala Swamy (W/o Dr. Chokkam Nikhil Kumar, aged about (33) Years, Occ. Medical Practitioner, R/o H.No. 11-1-1276, Cahndrashekar Colony, Kanteshwar, Nizamabad and my client has paid part of sale consideration towards advance and entered into Agreement of sale and reduced the same on dt. 10.05.2024.

Hence public General requested that if any person have any right or claim over the schedule property, the same may be informed at the below mentioned address within **(5) days** of this publication with valuable evidence.

SCHEDULE OF PROPERTY

The Open plot No.(81) as per L.P.No.52/95, lies in Survey Nos. 205/A, 205/AA, 205/E of Kanteshar Shivar in ward No.11, Block No.5 near to a Present Ward NO.(11), Block NO. (4) as per new revision ward No.(11), Block No.(1) situated Residential area of the **Area VASANTA NAGAR, KANTESHWAR,** Nizamabad admeasuring (240.14) Sq. Yards or (200.78) Sq.Mtrs within the Municipal Corporation Limits of Nizamabad, Regn. Sub-Dist. Nizamabad, and Regn. Dist. Nizamabad.

AS BOUNDED BY:
North: 33'-0" Wide Road
South: Open Plot No.(85)
East: Open Plot No.(82)
West: Open Plot NO.(80)

D. NAGESHWAR
Advocate
H.No. 6-8-276
Namdevwada,Nizamabad
Cell No. 94414 79304